మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 20.6.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12 Pages: 12+16/12 | సంపుటి (Volume): 12 ॥ సంచిక (Issue): 357 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



రంగారెడ్డి జిల్లా తుమ్మలూరులో సోమవారం మొక్క నాటి నీళ్లు పోస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీలు సంతోష్, రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సీఎస్ శాంతికుమారి

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మద్దతు ధర కోసం రైతుల ఆందోళనలు. రోడ్డెక్కుతున్న అన్నదాతలు. మహారాష్ట్రలో ఉల్లిరైతులు, హర్యానాలో పొద్దుతిరుగుడు రైతులు.. ఇలా పలు రాష్ట్రాల రైతులు పంట పండించటానికి, పండిన పంట అమ్ముకోవటానికి నానా తంటాలు పడుతున్నారు. సాగునీటికి కటకట.. కరెంటు కష్టాలు..దళారుల మోసాలు.. ప్రభుత్వాల అలసత్వం.. వెరసి భారతీయ రైతు దగాపడుతున్నాడు. ఒక్క తెలంగాణలో తప్ప.

పంట పెట్టుబడి కోసం ఏడాదికి రెండు విడతలుగా రైతుబంధు, పంట సమృద్ధిగా పండటానికి సరిపడా సాగునీరు, పొలానికి నీరు పారించటానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్తు. పైరు ఏపుగా పెరగటానికి అవసరమైన ఎరువులు.. ఇలా ఒకటేమిటి అన్నదాత అవసరాలన్నింటికీ తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. పండించిన ధాన్యం మొత్తాన్ని కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వరి సాగులో నంబర్ వన్‌గా ఉన్న పంజాబ్‌ను దాటి సరికొత్త రికార్డు సృష్టించింది తెలంగాణ. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా త్వరలో ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించనున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

తరాలుగా పరిష్కారానికి నోచుకోని పోడు భూములకు పట్టాలివ్వటమే కాదు.. ఈ వానకాలం నుంచి పోడుభూములకు కూడా రైతుబంధు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి దోహద పడేలా.. ప్రపంచమే అబ్బుర పడేలా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం... అలాంటి మరో భారీ ప్రాజెక్టు పాలమూరు- రంగారెడ్డిని కూడా అతి త్వరలో పూర్తి చేయనున్నది. ఆరునూరైనా.. ఎవరు అడ్డుపడినా, గోదావరి నీటిని మళ్లించైనా ప్రాజెక్టును పూర్తి చేసే కృతనిశ్చయంతో ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండగ అన్న స్థితి నుంచి కేవలం తొమ్మిదేండ్లలో వ్యవసాయం పండుగ అనేలా చేశారు సీఎం కేసీఆర్. ఒక్క ముక్కలో చెప్పాలంటే దేశం మొత్త మ్మీద రైతు రాజ్యం అంటే ఒక్క తెలంగాణే అనేలా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌ది. ఆయన దార్శనికత, ఆయన కార్యదక్షత, ఆయన మార్గ నిర్దేశనం వెరసి తెలంగాణలో రైతేరాజు.



# రైతు రాజ్యం.. తెలంగాణ

## 'పాలమూరు' నీళ్లు పారిచ్చి తీరుతం

- 85% ప్రాజెక్టు పూర్తి.. ఆగస్టులో నీళ్లు నింపుతం
- ప్రాజెక్టు ఆలస్యం కాంగ్రెస్ నాయకుల పుణ్యమే
- కాళేశ్వరంతో పాటే ఇది కూడా పూర్తయ్యేది
- సుప్రీంకోర్టు నుంచి స్టేలు తెచ్చి పనులు ఆపిన్రు
- కృష్ణా నుంచి కాకపోతే గోదావరి నీళ్లు పారిస్తా
- మళ్లీ మనమే గెలుస్తున్నాం.. అందులో డౌటే లేదు
- వచ్చే టర్మ్‌లో మరింత బ్రహ్మాండంగా అభివృద్ధి
- రాబోయే 3, 4 నెలల్లో మీరంతా మార్పు చూస్తరు
- కందుకూరు మండలం దాకా మెట్రోను విస్తరిస్తం
- రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు బహిరంగసభలో కేసీఆర్
- హరితోత్సవంలో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 19 (నమస్తే తెలంగాణ): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి తీరుతామని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. పాలమూరు ఎత్తిపోతల దాదాపు 85 శాతం పూర్తయిందని, ఆగస్టులో ప్రాజెక్టు రిజర్వాయర్లలో నీళ్లు నింపుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు సుప్రీంకోర్టులో కేసులు వేయటంతోనే ప్రాజెక్టు ఆలస్యమవుతున్నదని, కృష్ణా నుంచి కాకపోతే గోదావరి నీళ్లు పారిస్తానని భరోసా ఇచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో నిర్వహించిన హరితోత్సవంలో సీఎం కేసీఆర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటే పాలమూరు పూర్తి కావాల్సిందని, పుణ్యాత్ములు కాంగ్రెసోళ్ల వల్లే ఆలస్యమైందని తెలిపారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లి స్టేలు తెచ్చి పనులు ఆపి పుణ్యం కట్టుకున్న నాయకులని మండిపడ్డారు. ఎండిపోయిన గడ్డకు › 4వ పేజీలో


## రైతు వద్దకే రైస్‌మిల్లు

కల్లాల్లో వానొస్తే పంటంతా నీళ్ల పాలు.. మార్కెట్‌కు పోవాలంటే రవాణా తిప్పలు..తరుగు పోతుందేమోనన్న భయాలు..మద్దతు ధర దక్కుతదో, లేదోనన్న బుగులు..రైతు పంట పండించటం ఒకెత్తు.. అమ్మేదాకా కాపాడుకోవటం ఇంకో ఎత్తు..

ఈ తిప్పలు తప్పించేలా విప్లవాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శ్రీకారం చుట్టారు. పండించిన పంటకు లాభాలు అందించేలా 'రైతు వద్దకే రైస్‌మిల్లు'ను తీసుకురావాలని నిర్ణయించారు. రాష్ట్రం దశాబ్ది వేడుకలు జరుపుకొంటున్న ఈ శుభసమయాన సీఎం కేసీఆర్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఏ కారణం చేతనైనా పండిన పంట వ్యర్థం కాకుండా, తరుగు లేకుండా, రైతులకు ధర తగ్గడం వంటి నష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. రైతు పంటకు ఓపెన్ మార్కెట్ రేట్ ధర పలికేలా చేయడానికి వరిధాన్యాన్ని పలు రకాల ఉత్పత్తులుగా మార్చే దిశగా జిల్లాల వారీగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో గంటకు 60 టన్నులు, 120 టన్నుల బియ్యాన్ని ఆడించే అత్యాధునిక రైస్‌మిల్లులను ఏర్పాటు చేయనున్నాం.

– సీఎం కేసీఆర్




- ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు
- ఇక ఆహార ఉత్పత్తులుగా రైతుల పంటలు
- సీఎం కేసీఆర్ మరో సంచలన నిర్ణయం
- యూనిట్ల ఏర్పాటుకు 2 వేల కోట్ల ఖర్చు
- రైతుకు నష్టం రానివ్వం.. అది మా బాధ్యత
- ధాన్యాన్ని ఆహార ఉత్పత్తులుగా మారుస్తాం
- అత్యాధునిక రైస్‌మిల్లులను ఏర్పాటుచేస్తాం
- ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వెల్లడి
- సటేక్ కార్పొరేషన్ (జపాన్) ప్రతినిధులతో చర్చలు

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): అన్నదాతల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకొన్నది. వరి ధాన్యాన్ని బియ్యం, నూనె వంటి పలు రకాల ఉత్పత్తులుగా మార్చే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నది. ఇందులో భాగంగా రైతుల వద్దకే రైస్‌మిల్లులు రానున్నాయి. జిల్లాల వారీగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని, పంట ఉత్పతులు విశ్వవిపణిలో అమ్ముకొని లాభాలు ఆర్జించే స్థాయికి రైతన్నను చేరుస్తామని సీఎం కేసీఆర్ › 7వ పేజీలో

## 26 నుంచి రైతుబంధు

- 24 నుంచి పోడు భూములకు పట్టాలు
- పట్టాల పంపిణీ తర్వాతే పెట్టుబడి సాయం
- వర్షాభావం పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి
- పైసలు పోయినా సరే.. పంటలు కాపాడుకుందాం
- ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్
- పాలమూరు-రంగారెడ్డి పనుల పురోగతిపై సమీక్ష



రాష్ట్రంలో అర్హులైన రైతులు **66,00,000**

పోడు పట్టాలు పొందనున్న రైతులు **1,50,224**

పట్టాలు అందజేయనున్న పోడు భూమి **4,00,000** ఎకరాలు


ఈ సీజన్‌లో పెట్టుబడి సాయం **7,500 కోట్లు**


వానకాలం సీజన్‌తో కలిపి మొత్తం రైతుబంధు సాయం **72,000 కోట్లు**

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రైతాంగానికి సీఎం కేసీఆర్ చల్లని కబురు చెప్పారు. ఈ వానకాలం సీజన్ 'రైతు బంధు' సాయాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును ఆదేశించారు. ఎప్పటి మాదిరిగానే రైతుల బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయాలని సూచించారు. పోడు రైతులకు కూడా ముఖ్యమంత్రి శుభ వార్త చెప్పారు. ఈ సీజన్‌లో పోడు పట్టాల పంపిణీ పూర్తి కాగానే, ఆ రైతులకు కూడా రైతు బంధు సాయం పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రుతుపవనాల ఆలస్యం, వానాకాలం పంట సాగు నీటి సరఫరాకు ముందస్తు › 7వ పేజీలో

## ఈ వారంలోనే సీఐలకు పదోన్నతి

- 155 మందికిపైగా డీఎస్పీలుగా పదోన్నతి
- నేడు డీపీసీ సమావేశం
- 4 రోజుల్లో ఉత్తర్వులు › 8




# తకరారు బాబు ఎకరాల ఏడుపు



'ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మితే తెలంగాణలో నాలుగెకరాలు కొనేవాళ్లు. ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో యాభై ఎకరాలు, వందెకరాలు కొనే పరిస్థితి వచ్చింది'

**- సోమవారం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు**

- తెలంగాణలో ఎకరం అమ్మితే.. ఏపీలో 50 ఎకరాలు
- గతంలో ఆంధ్రాలో ఎకరం.. ఇక్కడి నాలుగెకరాలట!
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్కసు వ్యాఖ్యలు
- తెలంగాణ బాగు కోరని బాబు.. నొసటితో వెక్కిరింతలు
- రెచ్చగొట్టేందుకే ప్రయత్నం.. ప్రశంసల పాచిక అందుకే!

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నిర్మాణానికి తానే ముగ్గుపోసానని చెప్పుకునే చంద్రబాబునాయుడు.. పదే పదే తనను తాను ప్రపంచ నిర్మాతగా ప్రకటించుకునే చంద్రబాబునాయుడు.. అత్యధిక కాలం పరిపాలించిన ముఖ్యమంత్రిగా చెప్పుకొనే చంద్రబాబునాయుడు.. రాష్ట్రపతి, ప్రధానులను తానే నియమించానని చెప్పుకునే చంద్రబాబునాయుడు.. ఇన్నాళ్లకు ఆయన నోటివెంట ఒక నిక్కమైన, నిజమైన మాటొకటి వచ్చింది. 'ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మితే తెలంగాణలో నాలుగెకరాలు కొనేవాళ్లు. ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో యాభై ఎకరాలు, వందెకరాలు కొనే పరిస్థితి వచ్చింది' అని బాబు వ్యాఖ్యానించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ అధినేత రెండు రాష్ట్రాల్లో భూముల విలువను పోల్చుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పైకి చూస్తే చంద్రబాబు వ్యాఖ్య ప్రశంసలా కనిపిస్తుంది కానీ, కాదు. తెలంగాణవాళ్లకు బతకడం, బట్టకట్టడం, వరి అన్నం తినడం నేర్పామంటూ పలు సందర్భాల్లో అహంకారం చూసిన నోరు కదా అది. ఆధిపత్య అహంకారాన్ని అణువణువునా నింపుకొన్న బాబు తన స్వభావానికి భిన్నంగా ఎక్కడైనా, ఎప్పుడైనా తెలంగాణను ప్రశంసిస్తడా ? ఆయన జీవితకాలంలో ఆ పనిచేస్తడా ? అందునా కేసీఆర్‌ను పొరపాటునైనా బాబు ప్రశంసిస్తడా ? అదే ఆలోచించాల్సిన విషయం. అర్థం, అవగతం చేసుకోవాల్సిన విషయం. మరి చంద్రబాబు ఈ మాటలు ఎందుకు అన్నారు? వీటి లోతేమిటి? లోగుట్టేమిటి? అంతరార్థమేమిటి? అసలు సంగతేమిటి?

తెలంగాణ అంటే బాబుకు మొదటినుంచీ అవమానం. బాబు అంటేనే తెలంగాణకు మొదటినుంచీ అనుమానం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో నలిగిన తెలంగాణకు సమైక్యపాలకుల నల్లికుట్ల వ్యవహారాలు, నక్కజిత్తుల పన్నాగాలు, నంగి మాటలు బాగా ఎరుక. రాష్ట్ర ఏర్పాటును బలంగా వ్యతిరేకించిన చంద్రబాబు.. ప్రపంచంలోనే ఎక్కడాలేని 'రెండుకండ్ల సిద్ధాంతం' › 7వ పేజీలో

# 2.73% డీఏ మంజూరు

- ఉద్యోగులు, పెన్షనర్లకు దశాబ్ది ఉత్సవాల కానుక
- ఉత్తర్వులు జారీ.. 2022 జనవరి నుంచి అమలు
- ఉద్యోగ సంఘాల హర్షం

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త తెలిపింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ పెంచుతూ ఆర్థిక శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బేసిక్ పే లేదా పెన్షన్‌పై 2.73% పెంచుతున్నట్టు తెలిపింది. దీనిని 2022 జనవరి నుంచి వర్తింపజేయనున్నట్టు వెల్లడించింది. పెంచిన డీఏను జూలై వేతనంతో కలిపి చెల్లించనున్నారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.1,380.09 కోట్ల ఎరియర్స్‌తోపాటు ప్రతి నెల రూ.81.18 కోట్లు, ఏటా రూ.974.16 కోట్లు అదనపు భారం పడనున్నది. రాష్ట్రంలోని 7.28 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనున్నది. తాజా పెంపుతో ఉద్యోగుల డీఏ, పెన్షనర్ల డీఆర్ 20.02% నుంచి 22.75 శాతానికి › 8వ పేజీలో

## బీజేపీ, ఎన్సీపీలకు షాక్

- మహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఇరు పార్టీల జిల్లా కార్యదర్శులు
- గులాబీ పార్టీలోకి బీడ్, ఔరంగాబాద్ నేతలు..
- కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన సీఎం కేసీఆర్ › 8